01ATP15F_01ATP15F.qxd 15-02-2026 PM 10:50 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 16 ఫిబ్రవరి 2026 పేజీలు : 04


# లేపాక్షిలో వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

-కళ్యాణోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

-నేడు బ్రహ్మరథోత్సవం



శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



కళ్యాణోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**లేపాక్షి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణోత్సవం ఆదివారం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆగమికులు సునీల్‌శర్మ నేతృత్వంలో జరిగిన కళ్యాణోత్సవంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్‌శర్మ శాస్త్రోక్తంగా శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వేదక్తంగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. మొదట శివపార్వతుల కళ్యాణానికి దేవతలను ఆహ్వానించారు. అనంతరం అప్పగింతల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెద్దల సమక్షంలో శివపార్వతుల వివాహం జరిపించారు. అనంతరం పెళ్లి వేడుకలు నిర్వహించారు. ఈ కల్యాణ వైభవోత్సవానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటకులు, ఆంధ్ర, కర్ణాటక నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు బ్రహ్మరథోత్సవం :**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు సోమవారం బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్, ఆలయ ఈఓ నరసింహమూర్తిలు తెలిపారు. ఉదయం 8 గంటలకు అభిషేకాలు, అర్చనలు, 10 గంటలకు రథసంప్రోక్షణ, 11 గంటలకు దవనోత్సవం, ఒంటిగంటకు స్వామివారి బ్రహ్మరథోత్సవం కార్యక్రమం ఉంటుందని భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.


















# మర్మోగిన శివనామస్మరణ

ఉపవాస దీక్షలతో భక్తిశ్రద్ధలతో భక్తులు శివరాత్రి జాగరణ. శివరాత్రి పూజలలో పాల్గొన్న ఎంపీ బి.కె పార్థసారథి



మహాశివరాత్రి పూజలలో పాల్గొన్న ఎంపీ బి.కే పార్థసారథి

**పెనుకొండ ఫిబ్రవరి15 (ప్రభాతవార్త)**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెనుకొండ పట్టణంలోని ప్రముఖ శివాలయాలు ఆదివారం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా హిందూపురం ఎంపీ బి.కే.పార్థసారథి పట్టణంలోని వివిధ శివాలయాలు సందర్శించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఎంపీ తో పాటు ఆయన అల్లుడు శశి భూషణ్ పటేల్, మాజీ ఎంపీ రోద్దం నరసింహులు, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు కొత్తపల్లి దేవా నరసింహప్ప, సోమందేపల్లి జెసిబి మారుతి, పెనుకొండ పట్టణ టిడిపి మాజీ కన్వీనర్ రవిశంకర్, టిడిపి నాయకులు గోనిపేట వెంకటేశులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. బిజెపిఎస్ కమిటీ సభ్యులు ఎంపీ బి. కే పార్థసారథిని సన్మానించారు. శివరాత్రి సందర్భంగా పట్టణంలో భక్తులు ఉపవాస దీక్షతో మహాశివుని దర్శనం చేసుకొని పరవశించారు. పెనుకొండలో పురాతన శివాలయాలైన ఐముక్తేశ్వరాలయం, కాశీ విశ్వేశ్వర ఆలయం, నగరేశ్వర ఆలయం, సోమేశ్వరాలయం, శ్రీ




కమటేశ్వర దేవాలయం, బోగలింగేశ్వరాలయం, నీలకంఠేశ్వర ఆలయాలను భక్తులు ఉదయం నుండే సందర్శించి పరమ పవిత్రమైన శివరాత్రి సందర్భంగా పరమేశ్వరుని దర్శించుకుని పూజలు, అర్చనలు నిర్వహిస్తూ ఓం నమశ్శివాయ, హరోం హర, శంభోశంకర, ఉమామహేశ్వర, గంగాధర, అంటూ శివనామ స్మరణతో పరవశించారు. ఆలయాలలో అర్చకులు పూజలు, అర్చనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. అదేవిధంగా హెచ్‌ఎంటి కాలనీలోని శతలింగేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. భోగసముద్రం చెరువు వద్ద బిజెవిపిఎస్ ఆధ్వర్యంలో శివరాత్రి జాగరణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ధర్మవరం వారిచే మోహిని భస్మాసుర నృత్యం, పద్మశ్రీ అవార్డు గ్రహీత దలవాయి చలపతి చే సుందరకాండ తోలుబొమ్మలాట వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా యోగేశ్వరున్ని భక్తులు కుటుంబ సమేతంగా దర్శించుకుని పరవశించారు. మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోనే ప్రముఖులు వ్యాపారవేత్తలు పరమేశ్వరుని దర్శించుకుని పునీతులయ్యారు.

# ఆర్డిటిపై కనికరించని కమలనాథులు

- ఢిల్లీలో చక్రం తిప్పని చంద్రబాబు
- టిడిపి ఎంపిలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్డిటి కోసం స్పందిస్తున్నా ముందుకు సాగని ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్
- తీవ్ర సంక్షోభంలో ఆర్డిటి సంస్థ
- మరో ఉద్యమానికి సన్నద్ధం అవుతున్న అఖిల పక్ష పార్టీలు, ఎస్సీ, ఎస్టీ సంఘాలు

**అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో**

దివంగత విన్సెంట్ ఫెర్రర్ నేతృత్వంలో రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ (ఆర్డిటి) ఉమ్మడి అనంతపురం జిల్లాలో గ్రామ, గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో నిలిచిపోయినప్పటికీ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్లాడుతోంది. ఇప్పటికే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ లాంటి కోట్లాది రూపాయల రుణాలను నిలుపుదల చేసిన ఆర్డిటి సంస్థ విద్యతోపాటు వైద్య తదితర సంక్షేమ పథకాలకు సంబంధించి మంగళం పాడేందుకు సిద్ధం అవుతోంది. ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను గత ఏడాది ఏప్రిల్ నెలలో కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేయడంతో వివిధ దేశాల నుంచి ఆర్డిటి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతియేటా వచ్చే కోట్లాది రూపాయల నిధులు ఆగిపోయాయి. కేంద్ర హోంశాఖ దేశంలోని వివిధ ఎన్జీఓలకు ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను నిలుపుదల చేసినట్లే ఆర్డిటికి కూడా నిలుపుదల చేసింది. ఆ తర్వాత కేరళ తదితర దక్షిణాది రాష్ట్రాలోని కొన్ని ఎన్జీఓ సంస్థలకు ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను రెన్యూవల్ చేసినప్పటికీ ఆర్డిటికి మాత్రం పాత లైసెన్స్‌ను రెన్యూవల్ చేయకపోవడం, కొత్త లైసెన్స్‌కు అనుమతి ఇవ్వకపోవడంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని వర్గాల ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. రాజకీయాలకు అతీతంగా ముందుకెళ్తున్న ఆర్డిటి కోసం అధికార తెలుగుదేశం పార్టీతోపాటు అన్ని రాజకీయ పార్టీలు స్పందిస్తున్నాయి. యువనేత, మంత్రి నారాలోకేష్ పలు సందర్భాల్లో ఆర్డిటి విషయంలో స్పందించడంతోపాటు మంత్రులు, ఎంపిల బృందాలను కూడా ఢిల్లీకి పంపారు. జిల్లా పర్యటనలో మంత్రి నారాలోకేష్ స్పందిస్తూ ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను తీసుకొచ్చి తీరుతామని బహిరంగంగా ప్రకటించారు. ఇకపోతే మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, బికె.పార్థసారధి, ఎమ్మెల్యేలు



అమిలినేని సురేంద్రబాబు, కాలవ శ్రీనివాసులు, పల్లె సింధూర రెడ్డి తదితర ఎమ్మెల్యేలు, ఇతర టీడీపీ ముఖ్యులు ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను ఇవ్వాల్సిందేనని గట్టిగా పట్టు బట్టారు. సీఎం చంద్రబాబును కూడా గతంలో జిల్లా ఎమ్మెల్యేలు కలిసి

మిగతా 4లో..

# బంజారాల అభ్యున్నతికి కృషి

- సమాజ మార్గదర్శకుడు సేవాలాల్ - మంత్రి సత్యకుమార్, ఎంపి అంబికా లక్ష్మినారాయణ



సేవాలాల్‌ను దర్శించుకుంటున్న మంత్రి



ఎంపి చేతుల మీదుగా చెక్కు అందజేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 11 కోట్ల మంది బంజారాల అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామంలోని సేవాఘడ్‌లో వెలసిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం నిర్వహించిన హోమం, మహా భోగ్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదాంబమాత, మహారాజ్‌కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. 101 మంది కన్యకలచే స్వామివారికి కుంభాభిషేకం నిర్వహించిన అనంతరం, తోలారం గుర్రంపై స్వామి ఉత్సవ విగ్రహం ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ ధర్మ పరిరక్షణ కోసం, మద్యపానం జంతు బలుల నిషేధం కోసం, అప్పటిలోనే ప్రజలను చైతన్యపరిచారని పేర్కొన్నారు. ఆయన ఆశీస్సులతో ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ భర్త వెంకటేష్ ఆలయ అభివృద్ధి కోసం 2 లక్షల రూపాయల చెక్కును ఎంపి చేతులు మీదుగా అందజేశారు. ఉత్సవాలల్లో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలకు, భక్తులకు, ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు సమన్వయంతో తగు చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐ సురేష్‌బాబు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, ట్రస్ట్ అధ్యక్షుడు జగన్నాథరావు, ఉపాధ్యక్షుడు కేశవరావు, కార్యదర్శి అశ్వర్థనాయక్, సభ్యులు, ఆయా సంబంధిత అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో అభివృద్ధికి అగ్రపీఠం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనత

- మంత్రి నారా లోకేష్ ముందుచూపు ఆర్థిక మంత్రి పక్కా ప్లాన్ - బడ్జెట్ పై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రశంస

**అనంతపురం, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త బ్యూరో)**



కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

రాష్ట్రాన్ని ప్రగతి మార్గంలో నడిపించేందుకు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో దురదృష్టి ముందు చూపుతో వ్యవహరిస్తున్నారని కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ పై ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో, బావి రాష్ట్ర ముఖ్యమంత్రి, యువ మంత్రి నారా లోకేష్ ముందుచూపు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పక్కా ప్లాన్ తో రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన సాగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళ్యాణదుర్గం రాయదుర్గం ప్రాంతాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడానికి బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు చేశారని ఆయన అభినందించారు. భైరవణ తిప్ప ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా తాగు సాగునీరు అందించడానికి ప్రత్యేకంగా కాలువ తవ్వకానికి నిధుల కేటాయింపు తో పాటు, కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో చెరువులకు నీరు ఇవ్వడానికి కాల్వ తవ్వకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. వెనకబడ్డ రాయలసీమ, మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లాకు ప్రస్తుత బడ్జెట్ ద్వారా మెరుగైన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. సీమ సాగు నీటి ప్రాజెక్టులు మరింత వేగాన్ని అందుకుంటాయని అభిప్రాయపడ్డారు. అనంత జీవనాడి తుంగభద్ర ఎగువ కాలువ పటిష్ట పరచడంతో పాటు హంద్రీనీవాను ముందుకు తీసుకెళ్లడం వల్ల సక్రమ సాగునీటి సరఫరా వీలవుతుందన్నారు. సాగు జలాలు పెరగడం ద్వారా రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని మరింత వేగవంతం చేసేందుకు దోహదపడుతుందన్నారు. పూర్వోదయ పథకం ద్వారా రాబోయే ఐదారేళ్లలో పండ్ల తోట్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం రూ.30వేల కోట్లు కేటాయించనుందన్నారు. ఈ నిధుల్లో ఎక్కువ శాతం ఉపయోగించుకోవడం ద్వారా పండ్ల తోటల విస్తరణ త్వరితగతిన చేపట్టవచ్చన్నారు. తద్వారా పండ్ల ఎగుమతులు పెరిగి అంతర్జాతీయ స్థాయిలో మన రైతులకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ముఖ్యంగా సీమ జీవనాడిగా పిలుస్తున్న హంద్రీనీవాకు ఈ బడ్జెట్లో రూ.3158 కోట్లు కేటాయించడం అభినందించదగ్గ విషయమన్నారు. అనంతపురం జిల్లాలో ప్రధానంగా వెనుకబడ్డ రాయదుర్గం, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాలకు సాగు, తాగు నీటిని అందించేందుకు చేపట్టిన జీడిపల్లి భైరవానితిప్ప, జీడిపల్లి పేరూరు ప్రాజెక్ట పనులు వేగాన్ని అందుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరగా చేరుకోవడానికి అవకాశం లభిస్తోందన్నారు. గత ఏడాది స్టేజ్ వన్ విస్తరణ పనులకు రూ.3000 కోట్లు ఖర్చు చేయడం ద్వారా 150 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 40 టీఎంసీలకు పైగా నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. ఇది కరువు సీమకు పెద్ద ఊరట నిచ్చిందన్నారు. సీమలో వర్షాలు సమృద్ధిగా కురువకపోయినా, నేటికీ అనేక సాగునీటి ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయన్నారు. వాటి కింద వేలాది ఎకరాల సాగుతో పాటు పండ్ల తోటల విస్తరణకు దోహదపడుతున్నాయన్నారు. ఈ ఏడాది కూడా బడ్జెట్లో రూ.3158కోట్లు కేటాయించడంతో మిగిలిన పనులు వేగాన్ని అందుకొని మరింత ఎక్కువ నీటిని తీసుకురావడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణ కింద బడ్జెట్లో రూ.50 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ పరిణామమన్నారు. గత ఏడాది రూ.30 కోట్లు ఖర్చుపెట్టి బలహీనంగా ఉన్న కాలువ లైనింగ్, రోడ్డు వంతెనలను కొత్తగా నిర్మించడం జరిగిందన్నారు. దాంతో చాలా వరకు కాలువ కోతకు గురి కాకుండా సకాలంలో ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీటిని అందించగలిగామన్నారు. మిగిలిపోయిన మరికొన్ని ప్రాంతాల్లో కాలువ పటిష్టతకు ప్రస్తుత బడ్జెట్ నిధులు ఉపయోగపడతాయన్నారు. సీమ ప్రయోజనాలు కాపాడే విధంగా బడ్జెట్ కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయింపుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీని వలన అనంతపురం జిల్లాకు అత్యధికంగా మేలు చేకూరే అవకాశం ఉందన్నారు. జిల్లాలో హార్టికల్చర్ పంటలు ఎక్కువగా సాగవుతున్నాయని.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కేటాయింపుల ద్వారా రైతులకు పెద్ద ఎత్తున మేలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి నుంచి ఎగుమతులు, పండ్ల ఆధారిత పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందన్నారు. మరోవైపు వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం కూడా మంచి పరిణామం అన్నారు. దీని ద్వారా వ్యవసాయాభివృద్ధికి దోహదం కానుందన్నారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయింపుల వలన గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేసినట్టైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందన్నారు. జల వనరుల శాఖకు రూ.18,224 కోట్లు కేటాయించడం వలన ప్రధాన ప్రాజెక్టులు దాదాపు పూర్తి చేసే పరిస్థితి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖకు రూ.6357 కోట్లు కేటాయింపుతో ఈ ఏడాది ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా సాగుతాయన్నారు. జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయింపులు, మరోవైపు సంక్షేమ పథకాలకు ఎక్కడా తగ్గకుండా అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయింపులు జరిగాయని.. మొత్తంగా ఇది ప్రజారంజక బడ్జెట్ అని ఎమ్మెల్యే అన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన అశ్వత్థక్షేత్రం



స్వామివారి ఉత్సవ విగ్రహాలను అలంకరించిన దృశ్యం



పెన్నానదిలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థక్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. మాఘమాసం నాల్గవ ఆదివారం సందర్భంగా జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో పొంగులు ఏర్పాటు చేసి స్వామివారికి నైవేద్యంతో పాటు బియ్యం, బ్యాల్లు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకుంటే సంతానం లేని వారికి సంతానం లభిస్తుందని, తమ కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాగునీటి వసతి, తదితర ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఓ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ, సుధీర్‌కుమార్‌శర్మ, సునీల్‌కుమార్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడిపత్రి ఆర్టీసి డిపోవారు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

02ATP15_02ATP15.qxd 15-02-2026 PM 10:50 Page 1



## గిరిజన జాతికి మార్గం చూపిన సేవాలాల్



సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ ఆ జాతికి మార్గంచూపిన మహనీయుడని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కొనియాడారు. ఆదివారం సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా మడకశిర మండల పరిధిలోని టిడి పల్లి తాండా గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో టిడిపి ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుల చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంత్ శ్రీ సేవాలాల్ లాంటి మహనీయుని నిత్యం తలుచుకొని సమాజ హితం కోసం ప్రతి ఒక్కరం పనిచేయాలని వారి అడుగుజాడల్లో వారి ఆశయాల కోసం మనమందరం కృషి చేయాలని వారికి కోరారు .అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి. భాస్కర్. వెంకటాద్రి. మల్లికార్జున. బళ్లారి కిష్టప్ప.మంజునాథ్. రఘురాం. ఈశ్వర్. అర్చకులు శంకర్ నాయక్. ఆనంద్ నాయక్.నాగ నాయక్. టిడి పల్లితాండ గ్రామ మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కరిబసవేశ్వర స్వామి భక్తుల ఇరుముడి కార్యక్రమం



విశేష పూజలు దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామంలోని శ్రీ గురు కరిబసవేశ్వర స్వామి దేవాలయం నందు ఆదివారం శివరాత్రి పండుగ సందర్భంగా విశేష పూజలు, జాగరణ కార్యక్రమం మరియు కరిబసవేశ్వర స్వామి మాలదరుల ఇరుముడి కార్యక్రమాన్ని మొదటి గురుస్వామినాగరాజు స్వామి, రెండవ గురుస్వామి భరత రాజుస్వామి, లోకేష్ స్వామిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి విగ్రహానికి అభిషేకం అర్చనలు, స్వామి వారిని పూలతో అలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు మంజునాథ స్వామి నిర్వహించారు.కరిబసవేశ్వర స్వామి మాలధారులు జాగరణ సందర్భంగా భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ప్రతి అమావాస్య,పౌర్ణమి రోజు స్వామివారికి అభిషేకం, విశేష పూజలు , భజన మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు తెలిపారు. మాలదారులు ఇరుముడి కట్టుకొని కర్ణాటక రాష్ట్రం ఉక్కడగాత్రి కరిబసవేశ్వర స్వామి సన్నిధికి గురుస్వాములు నాగరాజు స్వామి, భరతరాజు స్వామి, లోకేష్ స్వామి ల ఆధ్వర్యంలో బయలుదేరారు.

## వైభవంగా మైలార లింగేశ్వర స్వామి ధోణిపూజ



మైలార లింగేశ్వర స్వామి ధోణి సేవ దృశ్యం

**అమరాపురం పిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామం నందు వెలసిన శ్రీ మైలారలింగేశ్వర స్వామి దేవాలయం నందు ఆదివారం శ్రీ మైలార లింగేశ్వర స్వామి ధోణి పూజ కార్యక్రమాన్ని తమ్మడేపల్లిగుడికట్టుకు చెందిన అన్నదమ్ముల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, యజమానులు హనుమంతరాయ,శివలింగప్ప, మాజీ ఎంపిటిసి లింగరాజు, పల్లప్ప, సి.నాగేంద్రప్ప,ఈరక్యాతప్ప,మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైలారలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి విశేష పూజలు అనంతరం దేవాలయానికి చెందిన గొరవయ్యలచే దోణిపూజ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాదాన్ని విచ్చేసిన భక్తులకు పంచిపెట్టారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్ర తో పాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవత కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## గణపతి దొంగలను పట్టుకోరా..?

**అగళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి శంకరేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న పురాతన గణపతి ఆలయంలో ఉన్న రాతి గణపతిని గుప్త నిధుల తవ్వకం దారులు గుట్టుగా ఎత్తుకెళ్లి నాలుగు నెలలైనా ఇంత వరకు దాని ఆచూకి తెలియపోవడంతో గణపతి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివరాత్రి పండుగరోజు శంకరేశ్వరస్వామి ఆలయానికి వెళ్లిన వారు అక్కడ గణపతి విగ్రహం లేకపోవడంతో చాలా బాధను ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దొంగలెత్తుకెళ్లిన గణపతి బరువు దాదాపు 400 కెజిలు ఉంటుందని, గణపతి కడుపులో వజ్రాలు ఉన్నాయని ఆ గణపతిని స్కానర్‌తో పరిశీలించిన అనంతరమే దొంగలు దోచుకెళ్లారని, గతంలో సైతం గుప్త నిధుల తవ్వకం దారులు శంకరేశ్వర స్వామి గుడిలో తవ్వకాలు జరిపారు. తవ్వకం సమయంలో నాగుపాము కనపడటంతో గుప్త నిధుల తవ్వనాకి ఎత్తుకెళ్లిన పరికరాలు, పూజా సామాగ్రిని వదిలి వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఈ సంఘటన 25 ఏళ్ల క్రితం జరిగింది. అనంతరం ఐదేళ్ల క్రితం మరోసారి గుప్త నిధుల తవ్వకం దారులు వివిధ పరికరాలతో పూజా సామాగ్రితో వచ్చి దేవాలయాన్ని పరిశీలిస్తుండగా ఓ భక్తుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు గుప్త నిధుల తవ్వకం దారులను పట్టుకుని కేసు పెట్టిన సంఘటనలు ఉన్నాయి. ఈ పురాతన శంకరేశ్వరస్వామి ఆల యంలో గుప్త నిధులు ఉన్నాయని, అటు కర్ణాటక, ఇటు తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గుప్త నిధుల తవ్వకం దారులకు దేవాలయంపై కన్ను ఉంది. కావున పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. దొంగలెత్తుకెళ్లిన గణపతి విగ్రహాన్ని సత్వరమే ఆచూకీ కనిపెట్టి, ఎత్తుకెళ్లిన వారిని కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



దొంగలు ఎత్తుకెళ్లిన గణపతి (ఫైల్‌ఫోటో)

## మానవశాంతికి రుద్రహోమం

### -శ్రీవీరభద్రస్వామికి జ్యోతుల ఉత్సవం



శ్రీవీరభద్రస్వామికి జ్యోతులు అర్పిస్తున్న మహిళలు

**లేపాక్షి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందం ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి వీరభద్రస్వామి పాపనాశేశ్వరస్వామి రఘునాథస్వాములను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ గావించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాస దీక్షతో జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. జ్యోతులను ఇళ్ల నుండి మహిళలు ఉపవాస దీక్షతో మోసుకు వచ్చి దుర్గాదేవి వీరభద్రస్వాములకు అర్పించారు. అనంతరం యాగశాలలో ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు రుద్రహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మానవాళి సుఖశాంతుల కోసం రుద్రహోమం నిర్వహించడం జరిగిందన్నారు. రుద్రహోమం ముగిసిన అనంతర శివపార్వతులను వృషభ వాహనంపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, కర్ణాటకకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయతులచే...నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠ చేపట్టిన దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండలంలోని బూదిలి గ్రామంలో శ్రీకోటిలింగేశ్వర దేవాలయ సముదాయంలో ఆదివారం నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠను స్థానిక వీరశైవ లింగాయతులు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా కోటిలింగేశ్వర దేవాలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు కోటిలింగేశ్వరునికి శివరాత్రి సందర్భంగా భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నుండి వీరశైవ లింగాయత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొని నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ చిన్న గ్రామమైన బూదిలిలో వీరశైవ లింగాయతులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇక్కడ జరిగే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎంతో ఉంటుందని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాష్ట్ర మరియు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు టి.రాధా, రత్నమ్మలతో పాటు బూదిలి గ్రామం నుండి డాక్టర్ రేట్ పొందిన శిల్పను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ నాయకులు టి.రాజశేఖరప్ప, ప్రభు శంకరప్ప, కిరణ్‌కుమార్, నాగరాజు, బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా జాతి ఐక్యతకు...సేవాఘడ్ ఓ పునాది

### -వేడుకల్లో పాల్గొన్న గిరిజన సంఘ రాష్ట్ర నేత పాలే జయరాంనాయక్



వేడుకల్లో పాల్గొన్న జయరాంనాయక్

**గోరంట్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల్లో గిరిజన సంఘ రాష్ట్ర నేత, గోరంట్ల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు గుత్తి వద్ద గల సేవాఘడ్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమాల్లో గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జుననాయక్, అఖిల భారత బంజారా సేవా సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.శివకుమార్‌నాయక్, గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌నాయక్‌తో పాటు గిరిజన యువ నాయకులు డి.శ్రీనివాస్‌నాయక్‌లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు బంజారా ముద్దుబిడ్డలు సేవాలాల్ మహారాజ్ ఆలోచన, ఆశయాలకు అనుగుణంగా మనమంతా ముందుకు వెళ్లి మన బంజారా జాతి ఐక్యతగా ఉండాలని, బంజారా ఆచార వ్యవహారాల సంస్కృతిని కాపాడాలని ఈరోజు సేవాఘడ్‌లో వివిధ రాష్ట్రాల నుండి బంజారా మహిళలు విద్యార్థులు ఉద్యోగస్తులు పెద్దఎత్తున పాల్గొని సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు గిరిజన సంఘ రాష్ట్ర నేత పాలే జయరాంనాయక్ తెలిపారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**అగళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

అగళి మండలంలో మహాశివరాత్రి వేడుకలనను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అగళిలో ఉన్న పురాతన శంకరేశ్వరస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేకంగా అభిషేకాలు, రుద్రాభిషేకాలను వేకువజామునుంచే నిర్వహించారు. అభిషేకాల అనంతరం స్వామిని వివిధ రకాల పూలతో చూడముచ్చటగా అలంకరించారు. భక్తులు తెల్లవారు జాము నుంచే స్నానమాచరించి నూతన వస్త్రాలు ధరించి ఉపవాస దీక్షతో శివుని పూజలో పాల్గొన్నారు. మహాశివరాత్రి రోజు ఓం నమ:శివాయ, శివ అన్న శబ్దాన్ని పలికితే చాలు మహాశివుడు పర్వశిస్తాడని భక్తుల విశ్వాసం. శివ అంటే మంగళకరమని, శంకరేశ్వరస్వామి దేవాలయం వద్ద భక్తులు శివనామస్మరణతో శ్రీ శంకరేశ్వరస్వామి నామస్మరణతో మారుమ్రోగించారు. మహామంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు. అదే విధంగా నర్సాంబూది శివాలయం, మధూడి వీరభద్రస్వామి దేవాలయంతోపాటు కన్యక పరమేశ్వరి, కాళికాదేవి దేవాలయంతోపాటు ప్రత్యేకంగా శివరాత్రిరోజు ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ముఖ్యంగా శివున్ని బిల్వ పత్రం పెట్టి పూజలు చేస్తే మంచి జరుగుతుందని, శివుడు అభిషేక ప్రియుడని, అందుకు తగ్గట్టుగానే పూజలు నిర్వహించారు. శంకరేశ్వరస్వామి, శివాలయాల్లో జాగరణ కోసం ఏర్పాట్లను పూర్తి చేశారు. జాగారం ఉన్న సమయంలో లింగోద్భవ సమయం, మహాశివరాత్రిరోజు మంచి చేయాలని పురోహితులు తెలిపారు.



శంకరేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

# హరహరమహాదేవ... శంభో శంకర...!

### శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు... భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు





కొత్తపేటలో పార్వతిపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు, మార్కెండేయ స్వామి ఆలయంలో



శివానగర్ లో రథోత్సవాన్ని లాగుతున్న దృశ్యం

**ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

శివరాత్రి పర్వదినాన్ని ఆదివారం పట్టణంలోని శివాలయాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా భక్తుల శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులు బారులు తీరారు. గాంధీనగర్, శివానగర్,ప్రియాంకనగర్, కొత్తపేట, కాశీవిశ్వనాథ్, మార్కెట్ యాడ్, వైఎస్ఆర్, చెరువుకట్ట పై శివాలయాలతో పాటు చెన్నకేశవస్వామి, మార్కెండేయస్వామి, లోనికోట చౌడేశ్వరీ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు,పాలాభిషేకం, రుద్రాభిషేకం, పుష్పాభిషేకం, గంధాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. కొత్తపేట ఉమామహేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఆలయాల అభివృద్ధి కమిటి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. అదే విదంగా శివాలయాలన్నీ విద్యుత్కాంతులతో దేదీప్యమానంగా విరాజిల్లాయి. ఆలయాల్లో మహిళలు దీపారాధన చేశారు. శివాలయాల్లో ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. రాత్రి జాగరణ చేయడానికి ఆలయాల్లో భజన కార్యక్రమాలు, పౌరాణిక నాటకాలు, తోలుబొమ్మలాటలు, హరికథ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా చక్రవర్తి థియోటర్ సమీపంలో ఉన్న కాలబైరవ స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచే స్వామివారికి బిల్వార్చన, తులసీఅర్చన తదితర పూజాకార్యక్రమాలను నిర్వహించారు

**అంగరంగవైభవంగా రథోత్సవం:**

పట్టణంలోని తిక్కస్వామినగర్లోగల శివానగర్ శివాలయంలో శివుడికి రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకం, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్వతీపరమేశ్వరులను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం మడుగుతేరును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, కూటమి నాయకులు లాగారు. అనంతరం మద్యాహ్నం 3గంటలకు రథోత్సవాన్ని నిర్వహించారు.

## భక్తులతో పోటెత్తిన శివాలయాలు

**రామగిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**



కాశీవిశ్వేశ్వరాలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలా డాయియ. రామగిరిలోని కాశీవిశ్వేశ్వర ఆలయం, పేరూరులోని భోగేశ్వరాలయం, నసనకోట, కుంటిమద్దిలోని శివాలయాలతోపాటు రామగిరి సమీపంలోని కంచికుంట వీరభద్రస్వామి, కోనతోపాటు పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేకంగా పూజలు, అర్చనలు, అభిషేకాలు చేయయించారు. వివిధ పూలతో స్వామివారిని అలంకరించారు. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయాల్లో అన్ని ఏర్పాపటు చేశారు. భక్తులకు ప్రసాదాలు, పానకాలు అందించడానికి ఏర్పాట్లు చేశారు.

## వాహనం ఢీకొని ఒడిస్సావాసి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఒరిస్సా వాసీ

**బత్తలపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

ధర్మవరం బత్తలపల్లి ప్రధాన రహదారిలో వేల్పుమడుగు బస్సు స్టాప్ సమీపాన గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒడిస్సా వాసి మృతి చెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒడిస్సా రాష్ట్రం బలంగీర్ జిల్లాలోని శిబతల గ్రామానికి చెందిన పరమేశ్ సాహు( 57)ను వేల్పుమడుగు బస్ స్టేజి సమీపంలో సిల్క్ ఫ్యాక్టరీ ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనగా మృతి చెందాడు. మృతుడు బ్రతుకు తెరువు నిమిత్తం వేల్పుమడుగు బస్ స్టేజి సమీపంలోని ఇటుకల బట్టిలో పనిచేసేవాడు.ప్రతిరోజు భోజనం చేయుటకు సిల్క్ ఫ్యాక్టరీ పక్కనున్న హోటల్లో భోజనం చేయడానికి వెళ్లేవాడని శనివారం రాత్రి భోజనానికి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మృత్యువాత పడ్డాడు.ఆదివారం ఉదయం ఇటుకల బట్టి యజమాని దూదేకుల పీరా సాహెబ్ మృతుడుని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడన్నారు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చలో విజయవాడ రణభేరి 2.0ను జయప్రదం చేయండి



యూటీఎఫ్ కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

**ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

పీఆర్సీ, ఐఆర్, డీఏ, ఈఎల్, ఇతర హామీల అమలు సాధన కోసం ఈనెల 17న తలపెట్టిన చలో విజయవాడ రణభేరి 2.0 ను విజయవంతం చేయాలని యూటీఎఫ్. రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రదానకార్యదర్శి రామకృష్ణనాయకు పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశానికి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రామకృష్ణ, నాయక్ లు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 12వ పీఆర్సీ 2023 జూలై నుండి అమలు కావాల్సి ఉండగా నేటికి కనీసం పీఆర్సీ కమిషన్ నియమించకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిదర్శమని, పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలన్నారు. 29శాతం ఐఆర్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని, పెండింగ్ డీఏలను చెల్లించాలని, మెమో 57ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ రణబేరి 2.0లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఆదినారాయణ, ధర్మవరం డివిజన్ యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య, సకల చంద్రశేఖర్,రాంప్రసాద్, పెద్దకోట్ల సురేశ్, వెంకటకిశోర్, ప్రదీప్, సాయిగణేశ్, ఆదిశేషు, పుల్లయ్య, పాల్గొన్నారు.

## అండర్12 క్రికెట్ జట్టుకు ధర్మవరం క్రీడాకారుడు ఎంపిక...!

**ధర్మవరం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణంలోని ఆర్డీటీక్రీడా మైదానంలో గత మూడు సంవత్సరాలుగా శిక్షణ పొందుతున్న జెన్నీగోవర్దన్ అండర్12 క్రికెట్ సత్యసాయిజిల్లా జట్టుకు ఎంపికైనట్టు కోచ్ రాజశేఖర్ తెలిపారు. ఎంపికైన గోవర్దన్ ఈనెల 16న నుంచి కడప జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొంటారన్నారు.దీంతో ఆర్డీటీ ఏటీఎల్ శ్రీనివాసులు, ధర్మవరం మండల క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు వద్దే బాలాజీ, కార్యదర్శిశివశంకర్లు అభినందించారు. క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్డీటీ గొప్పగా పనిచేస్తోందని కోచాజశేఖర్, వద్దేబాలాజీ అన్నారు.



గోవర్దన్

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి..!

### - ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం ఆగ్రహం...!




విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ధర్మవరం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 202627 వార్షిక బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశను మిగిల్చిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున విమర్శించారు. ఆదివారం ఎస్ఎఫ్ఎ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వ కేటాయింపులుక్షేత్రస్థాయిలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా లేవని, ప్రభుత్వ విద్యబలోపేతానికి ఏ మాత్రం. సరిపోవన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిదులు కేటాయించాలని కొఠారికమిషన్ సిఫార్సులను తోసిపుచ్చిందన్నారు. విద్యారం గానికి కేవలం 10.5శాతం మాత్రమే నిదులు కేటాయించారన్నారు. గత బడ్జెట్తో పోల్చినా ఇది తక్కువేఅన్నారు. అంతేకాకుండా గత రెండేళ్లగా పెండింగ్లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిల ఊసే ఈ బడ్జెట్లో లేదన్నారు. 2024-25లో రూ.1200 కోట్లు విడుదల చేసిన ఇంకా ఫీజు రీఎంబ ర్స్మెంట్, స్కాలర్షిప్ ఇంకా రూ.5వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉంటాయన్నారు. వాటిపైన కూడా ప్రస్తావనే లేదన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అమన్ శ్రీనాథ్, సాయిచరణ్,గోవర్ధన్, బాలాజీ పాల్గొన్నారు.

## క్రీడలలో అంతర్జాతీయస్థాయిలో రాణించాలి

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**




బహుమతి అందిస్తున్న టీడీపీ నాయకుడు సంధారాఘవ

క్రీడలలో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని టీడీపీనాయకుడు, చేనేత ప్రముఖుడు, పుట్బాల్ అసోసియేషన్ ప్రసిడెంట్ సంధారాఘవ, సంధా రవి క్రీడాకారులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆదివారం అండర్16 12వ పుట్బాల్ బాలుర, బాలికల లీగల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో దర్మవరం, హిందూపురం, ఆత్మకూరు జట్టు తలపడ్డాయి. ఇందులోధర్మవరంజట్టు విన్నర్, హిందూపురం జట్టు రన్నర్ గా నిలిచాయి. అదేవిధంగా శెట్టూరు, హిందూపురం జట్లు తలపడగా హిందూపురం బాలికలజట్లు విన్నర్ గా గెలుపొందింది. గెలుపొందిన వారికి ముఖ్యఅతిధిగా హాజరైన టీడీపీనాయకుడు, చేనేత ప్రముఖుడు సంధారాఘవ షీల్డ్ లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జింకాపురుషోత్తం, కార్యదర్శి చందు, జనార్ధన్ విజయభాస్కర్, దుర్గాప్రసాద్, చైతన్యలు పాల్గొన్నారు

## ఇటుక ఫ్యాక్టరీకి నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

### 3 సింటెక్స్‌లు, స్టార్టర్లు కాలిన వైనం





సింటెక్స్ కాలిన దృశ్యం, మోటారు కాలిన దృశ్యం

**అగళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి సమీపంలో అగళికి చెందిన దాసప్పచార్ ఇటుకల ఫ్యాక్టరీ ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు ఇటుక ఫ్యాక్టరీకి నిప్పు పెట్టడంతో 3 సింటెక్స్ లు కాలిపోయాయి. అదే విధంగా మోటారు కాలిపోయింది. 200 మీటర్ల పైపును వైరును దొంగలు దోచుకెళ్లారని, ఉన్నదానికి నిప్పు పెట్టారని దాసప్పచార్ కన్నీటి పరర్యంతమయ్యారు. దాదాపు లక్ష రూపాయల విలువైన సామాగ్రి కాలి బూడిదైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటుకల ఫ్యాక్టరీకి నిప్పు పెట్టిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని దాసప్ప కోరారు.

## ఆంజినేయ స్వామి చోరీ

**అగళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి చెరువు కట్ట కింద ఉన్న పురాతన ఆంజినేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన హుండీలోని డబ్బులను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారని పూజారి తెలిపారు. భక్తులు స్వామిదర్శనానికి వచ్చినప్పుడు హుండీలోకి డబ్బులు వేస్తారని దానినిన గమనించిన వారు ఎవరో హుండీ తాళం పగలగొట్టి, హుండీలో ఉన్న డబ్బును దోచుకకెళ్లారని తెలిపారు. హుండీ దొంగలను సైతం పట్టుకుని శిక్షించాలని భక్తులు కోరుతున్నారు.

03ATP15_03ATP15.qxd 15-02-2026 PM 11:10 Page 1



# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక - జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసు కోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబం ధిం చిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకో వాల న్నారు. నోటీసులు, ఎండార్స్మె ంట్‌ను వాట్స్ అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిసు_్తన్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురా వాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


జిల్లా కలెక్టర్ ఓ, ఆనంద్

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి - ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 ,30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువ చ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు. తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979, నెల్లూరు: 086123 20427, అన్నమయ్య: 944081 7449 ,కడప: 08562 242457, కర్నూలు: 7382614308 ,నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350 ,శ్రీసత్యసాయి జిల్లా 9963707847,ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


ఏపీఎస్పీడీసీఎల్ ఈఎండి శివశంకర్

# ఆలమూరులో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

## - కేఎం షకీల్ షఫీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు




ఆలమూరు గ్రామంలో ఘనంగా జరిగిన శివరాత్రి ఉత్సవాల దృశ్యాలు

అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం, రాప్తాడు నియోజకవర్గం ఆలమూరు గ్రామములో ఆదివారం శివరాత్రి ఉత్స వాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్స వాలు రాష్ట్ర ముతవలీల సంఘం అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ సమక్షంలో వేలాది మంది భక్తులు అన్ని గ్రామాల నుండి విచ్చేసి మహ శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేఎం షకిల్ షఫీ వంశీయుల భూములలో, దేవాలయ భూములలో ఉన్న శ్రీ అక్కమ్మ, శ్రీఆలమూరప్ప, శ్రీ పెద్దయ్య, శ్రీ రామయ్య, శ్రీ సీనయ్య స్వామిల ప్రత్యేక ఉత్స వాలు, పూజలు చేశారు. ఈ దేవాలయాలు ఆలమూరు గ్రామంలో ఉన్నకూడా రాప్తాడు నియోజకవర్గంల ోని కురుబ కులానికి చెందిన వేలాదిమంది భక్తులు ఇచ్చట ప్రార్థనలు చేయటం విశేషం. పూజారులు, భక్తుల, గ్రామ ప్రజలు విన్నపము మేరకు ఈ దేవాలయాలకు వాస్తు కు సంబంధించి కావలసిన స్థలాన్ని శ్రీ షకీల్ షఫీ తన భూమిని గుడికి కొరకు దానంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముందుండి భక్తిశ్రద్ధలతో ఆచారాలకు అనుగుణంగా జరపడానికి తోడ్పడిన షకీల్ షఫీని గుడి పెద్దలు, ఆలమూరు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# 1008 పార్శ్వ లింగాలకు విశేష పూజలు




శివలింగాన్ని ఏర్పాటు చేసిన పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నగరంలోని హెచ్ఎల్‌సి కాలనీలో వలి స్వామి ఆశ్రమం, శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో శివరాత్రి మహోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం భక్తులు చాగంటి లత, భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పుట్ట మట్టితో 1008 పార్శ్వ లింగాలను తయారు చేయగా వాటిని ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకొని వచ్చారు. ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసి విశేష పూజలను నిర్వహించారు. జాము పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బరాజు విజయకుమార్, లింగాల మల్లికార్జున, రామకృష్ణ, నాగప్రసాద్, ఆనంద్‌కుమార్, నాగభూ షణం, చంద్రశేఖర్ బాబు, శివమ్మ, ముత్యాలమ్మ, అనూష, మాధవి, ఆల య ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం, దేవనూరు, సుందరం, విజయ కుమార్ తెలిపారు.

# నేటి నుంచి సొసైటీ ఉద్యోగుల సమ్మె

అనంతపురం వైద్యం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 18 నెలలుగా వివిధ రకాలుగా నిరసన తెలుపుతున్న సహకార సంఘాల సొసైటీ ఉద్యోగులు తమ ఉద్యమాన్ని తీవ్రస్థాయిలో తీసుకువెళ్లాలని ఆలోచనతో నేటి నుండి నిరోధిక సమ్మెలోకి వెళుతున్నట్టు ఎ.పి.పి.ఎ.సి.యస్.ఎంప్లాయిస్ యూనియన్ అనంతపురం యూనియన్ అ ధ్యక్షులు. ఆర్. శ్రీనివాసులు ,అసోసియేట్ ప్రెసిడెంట్ పి. హనుమంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు, జిల్లా ట్రెజరర్ ఎం హనుమంతులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 నెలలుగా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను పలు దఫాలుగా పలు రకాలుగా తీసుకువెళ్ళినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ,ఆప్కాబ్ కమిషనర్ గాని సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడంతో తప్పని పరిస్థితులలో సమ్మె చేయాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రుణాల రెన్యువల్ ఎరువులు విత్తనాలు పురుగు మందుల విక్రయాలు నిలిచిపోనున్నాయని కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని తమ సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు అనంతపురం ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఒక్క సొసైటీ ఉద్యోగి సమ్మెలో పాల్గొంటారని పేర్కొన్నారు.

తమ న్యాయమైన డిమాండ్లలై న2019 , 2024 పి. ర్. సి. ఇవ్వాలి లేని పక్షం లో 50 తగ్గకుండా మధ్యన్తర భృతి ఇవ్వాలని, 2 లక్షలు గ్రాడ్యూటీ సీలింగ్ ఎత్తివేసి యాక్ట్ ప్రకారం గ్రాడ్యూటీ చెల్లించాలని 2019 తరువాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 కు పెంచాలి అని, సంఘాలు లాభ నష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు జీతాలు ఇచ్చి, 5లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ , 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే ఈసమస్యలు పరిష్కరించాలని లేకపోతే సమ్మె తో పాటు ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని తెలిపారు

# నాగలగుడ్డంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

## - ముఖ్య అతిథిగా హాజరైన క్యాటరింగ్ రవికాంత్ రమణ

శింగనమల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామంలో అతి పురాతన బ్రహ్మసూత్ర శివలింగంను మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం అనంతపురంకు చెందిన క్యాటరింగ్ రవికాంత్ రమణ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అతి పురాతన మైన బ్రహ్మసూత్ర శివలింగం వెలసిన నాగలగుడ్డం గ్రామంలో శివాలయ నిర్మాణానికి తనవంతుగా రూ. 2లక్షలు విరాళం అందించానని, భవిష్యత్తులో ఆలయ ప్రాంగణంలో చెట్లు, భక్తులు కూర్చునేందుకు బెంచులు, ఆలయ అభివృద్ధికి మరింత సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, పద్మ, రామాంజినేయులు, శ్రీనివాసులు, బాబు, రవి, ఎల్లుట్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మసూత్ర శివలింగంను దర్శించుకున్న దాసరి వెంకటరమణ

శింగనమల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని అతి పురాతనమైన బ్రహ్మసూత్ర శివలింగంను మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదానా కార్యక్రమం, రాత్రి భజన, గజ్జల కోలన్న, కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

# మహాశివరాత్రి సందర్భంగా దోణ రామేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

శింగనమల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో వెలసిన శ్రీ దోణ రామేశ్వరస్వామికి ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు విచ్చేశారు. వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం కొల్పించారు.

# రణభేరి కార్యక్రమంను జయప్రదం చేయండి

## - యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప ఈశ్వరయ్య

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర పిలుపుమేరకు ఫిబ్రవరి 17న జరుగు చలో విజయవాడ కార్యక్రమమును జయప్రదం చేయుటలో ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అన్ని మండలాల నుండి నాయకత్వంతో పాటు ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొని చలో విజయవాడను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప ఈశ్వరయ్యలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వం దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్న పిఆర్సి కమిటీ వేయకపోవడం అయ్యార్ ప్రకటించకపోవడం ఆర్థిక బకాయిలు చెల్లించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర ఆర్థిక నష్టం ప్రభుత్వం కలుగజేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా రణభేరి 2.0 అనే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మంత్రులకు ఆర్థిక బకాయిలు, పిఆర్సి కమిటీ, ఐ.ఆర్‌లపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అలాగే పోస్ట్ కార్డు ఉద్యమం కూడా చేపట్టడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని అధ్యక్షులు కోటేశ్వరప్ప అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్చలు జరిపి మా డిమాండ్స్‌ను నెరవేర్చి ఉపాధ్యాయులను బడికే అంకితం చేసి విద్యార్థులకు బోధన కార్యక్రమం సజావుగా జరిగేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వందే అని ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ నియమించి అయ్యారు 29 ఇవ్వాలని ఆర్థిక బకాయిలు 30వేల కోట్లు చెల్లించాలని పదవీ విరమణ చేసిన వారికి గ్రాట్యూటి, ఈ.ఎల్, పిఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఏ ప్రభుత్వం అయినా పదవీ విరమణ చేసిన వెంటనే వారికి రావలసిన మొత్తం చెల్లించి వారి ఆరోగ్యం కుటుంబాన్ని కాపాడవివలసిన బాధ్యత ప్రభుత్వందే అన్నారు. లేనిపక్షంలో ఫిబ్రవరి 17న చలో విజయవాడకు అన్ని జిల్లాలోని మండలాల నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలిరావాలని అప్పుడే ప్రభుత్వం మన సమస్యలను పరిష్కరిస్తుందని ఉద్యమాలే ప్రతి సమస్యకు పరిష్కమార్గమని కోటేశ్వరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరు భాగస్వామ్యులు కావాలని కోరారు.

# శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

గార్లదిన్నె, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలో వెలసిన శ్రీ గుంటి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఉత్స వాల్లో అనంతపురం పార్లమెంట్ సభ్యు లు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు స్వామివారిని ఆలయ మర్యాదలతో దర్శిం చుకున్నారు. దర్శన అనంతరం నలమూల గ్రామాల నుంచి విచ్చేసిన భక్తుల ను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి విశాలాక్షి ఏర్పాటు చేసిన భోజన వసతులను, వైద్య అధికారులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపీ ప్రారం భించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశాలాక్షి, ఏడీసీసీ చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నర్సా నాయుడు, టిడిపి జిల్లా ప్రధాన కార్య దర్శి శ్రీధర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నా యకుడు రామలింగారెడ్డి, శేఖర్, మండల కన్వీనర్ పాండు, గేట్ కృష్ణారెడ్డి, రైల్వే మెంబర్ శివ ప్రసాద్, ఇల్లూరు రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..

# శ్రీ భోగేశ్వరుని దేవాలయంలో వైభవంగా శివరాత్రి వేడుకలు

## - హర హర మహాదేవ శంభో.. శంకరా - శివ నామస్మరణతో మారుమ్రోగిన శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం

పామిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు ఆదివారం మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. హర హర మహాదేవ శంభో.. శంకరా.. అంటూ దేవాలయం శివ నామస్మరణతో మారుమ్రోగింది. అర్చకులు వేకువ జామున గణపతి పూజ, పుణ్యాహవాచనము, ఏకవార దశవార రుద్రాభిషేకం, మహాన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం అనంతరం శ్రీ భోగేశ్వరస్వామిని వివిధ రూపాలుగా అలంకరణ చేశారు. మూలవిరాట్ శ్రీ భోగేశ్వరస్వామి ఎన్నో మహిమలను కనబరిచారని భక్తిభావంతో స్వామిని దర్శించుకుంటే అనుకున్న కోరికలన్నీ నెరవేరుతాయన్న ప్రగాఢ నమ్మకంతో భక్తులు దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలను చేపడుతూ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. వేలాదిమ ంది భక్తుల రద్దీతో దేవాలయం కిటకిటలాడగా వారు చేసిన శివనామస్మరణ మారుమ్రోగింది. శివలింగానికి అభిషేకార్చనలు చేపట్టిన అర్చకులు, భక్తులం తా కలిసి బంగారు రథాన్ని రకరకాల ప్రత్యేకంగా పూలతో అలంకరించి విద్యుత్ దీపాల వెలుగులో రాత్రి శ్రీ భోగేశ్వరస్వామి శ్రీ ప్రసన్న పార్వతీదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పుర వీధుల గుండా ఊరే గించారు. దేవాలయంలో వివిధ రూపాల్లో దర్శన మిచ్చిన శ్రీ భోగేశ్వరస్వా మికి భక్తులు పూజలను చేపడుతూ స్వామివారి కృ ప కు పాత్రులయ్యారు. ఈకార్య క్రమంలో దేవా లయ కార్యనిర్వా హణాధి కారి క్రిష్ణయ్య, అర్చకులు రాము, అనీల్, చంద్రమౌళి, ఆలయాల సేవకుడు కే.నారాయణమూర్తి, కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శ్రీ ప్రసన్న పార్వతీ భోగేశ్వరస్వామి.

# అనంతపురం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అండర్-12 జిల్లా జట్టు కెప్టెన్ హన్షిక్ రెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

2025-26 సీజన్ కోసం ఎడిసిఎ యు-12 జిల్లా జట్టు కెప్టెన్ హన్షిక్ రెడ్డి, ఎసిఎఎ సౌత్ జోన్ యు-12 ఇంటర్ డిస్ట్రిక్ట్ మ్యాచ్‌లు కడపలో 16 నుండి 22 ఫిబ్రవరి 2026 వరకు. ఎడిసిఎ గత వారం నుండి అండర్ 12 ఎంపిక మ్యాచ్‌లను నిర్వహించింది. ఈ క్రింది విధంగా జట్టు హన్షిక్ రెడ్డి కెప్టెన్, ధృవ తారక్ చౌదరి, ఎం.తౌఫిక్, గోవర్ధన్ నాయుడు, అల్లు అభినవ్, డి.గౌరీష్, కె.మోక్షిత్ రెడ్డి, కె.కార్తీక్, ఎన్.మనీష్ సాయి, హాఫీజ్, బి.సాన్ భాందవ్, జె.అఖిల్ గౌడ్, దినేష్ గౌడ్, బి.వి. జస్వంత్ స కుమార్, పి. మే వెంకట్ స కుమార్. స్టాండ్ బైస్ పిఎన్ రాజుల్ రెడ్డి, సి.లలిత్ కిషోర్, గోవర్ధన్ రెడ్డి, నిహంత్ రెడ్డి, మహీధర్ రెడ్డి, నిఖిల్ నివాస్ రెడ్డి, ఎల్వి వెంకట్ సాయి యాదవ్ కోచ్-జి.హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.


జట్టు కెప్టెన్ హన్షిక్‌రెడ్డి

# షాప్ లీగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపి అంబికా

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ ఆధ్వర్యంలోం నిర్వహించనున్న లీగ్ పోటీల బ్రోచర్లను ఆవిష్కరించారు. రాష్ట్రస్థాయి షాప్‌లీగ్ పోటీలలో భాగంగా 31క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. ఆయా పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి షాప్ శిక్షకులచే శిక్షణ అందించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. అందులో భాగంగానే ఈ నెల 17న ఇండోర్ స్టేడియంలో చెస్ పోటీలను 24న పిటిసి మైదానంలో స్కేటింగ్ పోటీలను నిర్వహించనున్నారు. జిల్లా క్రీడాకారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిని మంజుళతోపాటు, సిబ్బంది పాల్గొన్నారు.


షాప్ లీగ్ పోటీల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎంపి అంబికా

# మదరసా రబ్బానియాలో ఘనంగా సలానా తాలినీ జల్సా-ఖత్మేఖురాన్ వేడుకలు

కదిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కదిరి పట్టణంలోని జెండామాన్ వీధిలో ఉన్న మదరసా రబ్బానీలో ఆదివారం 21వ వార్షికోత్స వం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్స వ సమావేశానికి ముఖ్య అతిథిగా కదిరి మున్సి పల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్ హాజరు కాగా హజరత్ మౌలానా ఫక్రుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్‌పర్స న్ మాట్లాడుతూ.. మతరసా రబ్బానీయాలో దాదాపు 21 సంవత్స రాల నుంచి నడుపుతున్నామని ఇప్పటి వరకు ఎంతో మంది ముస్లిం పిల్లలు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని, 200ల కుపైగా విద్యార్థినీ విద్యార్థులకు ఖురాన్ పఠణం పూర్తి చేశారని, ఈ ఏడాది 10 మంది అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలు నలుగురు మహిళలు పూర్తి చేశ్యూరన్నారు. మదరసా రబ్బానియాలో ప్రత్యేకంగా చదువుతోపాటు ఖురాన్ పఠణం, క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం, ఇతర పట్ల ప్రేమ అభిమానం కలిగి ఉండాలన్న విషయాలను నేర్పుతామన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు దివ్య ఖురాన్, బురకాలు, బట్టలు పంపిణీ చేశారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మదరస కార్యదర్శి హాజీ అత్తర్ మహబూబ్ బాషా, కోశాధికారి పి.హాజీం ఖాన్, 31వ వార్డు కౌన్సిలర్ మీర్‌జాన్, అన్వర్‌బాషా, హాఫీస్అహ్మద్, అహ్మద్ హుస్సే న్, టి.హుస్సే న్, ఛాంద్‌బాషా, బాబ్‌జాన్, మదరసా, మౌలి మాలు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు - ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం


ప్రత్యేక అలంకరణలో శ్రీ కాశీ విశేశ్వరుడు


శ్రీ కాశీ విశాలాక్షి


స్వామివారిని దర్శించు కోవడానికి బారులుతీరిన భక్తులు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుక్కరాయసముద్రం గ్రామ సమీపంలోని శ్రీ ముసలమ్మ కట్టవద్ద వెలసిన శ్రీ కాశీవిశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో శివనామస్మరణతో మార్మోగిన శివాల యం. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి గణపతి పూజ, రుద్రాభిషేకం, పాలాభిషేకం, మహామంగళహారతి ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అన్నామలైస్వామిజీ తెలిపారు. ఉదయం నుండి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు బారులుతీరారు. శ్రీ కాశీవిశేశ్వరస్వామి, శ్రీ కాశీవి శాలాక్షి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వారి దర్శనాతరం తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మహాశి వరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. జాగారం సందర్బంగ ఆలయ ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సోమవారం తెల్లవారు ఝామున శ్రీ శివపార్వతులకు వేదపండితులు ఘనంగా కళ్యాణోత్స వం నిర్వహించారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తల్తెకు ౦డ సిఐ పుల్లయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. వాటితోపాటు బుక్కరాయసముద్రం గ్రామంలోని బ్రాహ్మణవీదిలోని శివాలయం, గాంధీనగర్‌లోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం తోపాటు కొండాపురం, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

యల్లనూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు ఆదివారం శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఇందులో భాగంగా యల్లనూరు మండల కేంద్రంలోని కోట వీధిలో వెలసిన శివాలయంలో ఉదయం శివునికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివున్ని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి శివున్ని దర్శించుకు న్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే శివపార్వతుల ఉత్స వ విగ్రహాలను అలకరించి పల్లకిలో మేళతాళాల మధ్య ఊరేగించారు.


శివున్ని అలంకరించిన దృశ్యం

# పరమేశ్వరుని కృఫతో అందరూ క్షేమంగా ఉండాలి

## - శ్రీ భోగేశ్వరుని సన్నిదిలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ - టిడిపి శ్రేణుల ఘనస్వాగతం, స్వామి వారికి ప్రత్యేక పూజలు

పామిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

హిందువులు ఆచరించే ఒక ముఖ్యమైన పండుగ మహాశివరాత్రి అని పరమేశ్వరుని కృఫతో అందరూ క్షేమంగా ఉండాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆకాంక్షించారు. మహాశివరాత్రి పండుగను పురష్కరించుకుని ఆదివారం పట్టణంలోని శ్రీ భోగే శ్వరస్వామి సన్నిదికి చేరుకున్న టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆపార్టీ శ్రేణులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసం దర్బంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ సంపా దించిన దానిలో కొంత సామాజిక సేవకు, నిరుపేదలను ఆదుకోవటానికి, ఆద్యాత్మికతకు వినియోగించటం ద్వార మానవ జన్మకు సార్థకం ఏర్పాడుతుందన్నారు. సేవా దృక్పదంతో ముందుకెళ్తే నిరంతరం పరమేశ్వరుని కృప మనపై ఉంటుందని తెలియజేస్తూ శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేస్తామన్నారు. మనసా వాచా ఆ పరమేశ్వరుడిని స్మరిస్తూ జాగరణతో దైవానుభూతిని పొందటమే ఈ పండుగకు పరమార్థం అని శివయ్యకు భక్తులంటే ప్రీతి భక్తులకు శివుడంటే నమ్మకం అందుకే 'హర హర మహాదేవ శంభో.. శంకరా .. అంటూ భక్తులు స్తుతిస్తూ మహాశివరాత్రిని జరుపుకుం టారని వివరించారు. మహాశివరాత్రి పర్వ దినం ఆదివారం రోజున రావటం విశేషం అన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు గుమ్మనూరు ఈశ్వర్‌కు ఘనస్వా గతం పలికారు. ఈకార్యక్ర మంలో ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


.గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న టిడిపి శ్రేణులు


.శ్రీ భోగేశ్వరస్వామిని దర్శించు కుంటున్న గుమ్మనూరు ఈశ్వర్.

# శివనామస్మరణతో పోటెత్తిన ఆలయాలు

పుట్లూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పుట్లూరు మండలంలోని శివాలయాలు ఆదివారం హరహర మహాదేవ శంభో అంటూ శివనామస్మరణతో పోటెత్తాయి. ఆయా ఆలయాల్లో ఉదయం అర్చకులు శివునికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకుని శివున్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాలు కిటకిటలా డాయి.


పరమేశ్వరునికి పూజలు నిర్వహించిన దృశ్యం


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా మా కక్షిదారురాలైన టి.శారద, భర్త: టి.మల్లికార్జునరెడ్డి, నివాసం D.No. 12-4-953, ఆదర్శనగర్, అనంతపురం అనువారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం. 8344/1983, R.M.Salamma గార్ల పేరుతో ఉన్న పత్రము అనంతపురంలో బ్యాంక్ నుండి మోటార్ సైకిల్‌లో తన భర్తతో కలిసి ఇంటికి పోవుచుండగా పోగొట్టుకొని పోయినవి. ఈ విషయం గురించి అనంతపురం 1టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి వారి నుంచి ఒక సర్టిఫికెట్ పొంది ఉన్నారు. కావున ఎవరికైనా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల మాకు తెలుపగోరుచున్నాము.

**షెడ్యూలు**

అనంతపురం రి.డి., అనంతపురం సబ్.డి.కి చేరిన అనంతపురం రూరల్ పంచాయతీ ఏరియాలోని ఆస్తి వివరం.

బాబు: సుఖుష్కి, స.నెం. 343/1, మొత్తం విస్తీర్ణం ఎ.సి. 3.98 పైకి ఎ.సి. 0.06 సెంట్స్, హెచ్.ఎస్. 0.024, ప్లాట్ నెంబర్ 21, **చెక్కుబంది: తూర్పు:** ప్లాట్ నెంబర్ 20, **దక్షిణం:** ప్లాట్ నెంబర్ 18, **పడమర:** ప్లాట్ నెంబర్ 22, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు.

P.L.Eswar Reddy, Advocate,
Anantapuramu. Cell: 9490979003

# హరహర..మహాదేవ - భక్తులతో పోటెత్తిన శివాలయాలు


శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం


శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం


దర్శనానికి వెళుతున్న భక్తులు


శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


అధికార నంది వాహనంపై పరమేశ్వరుడు

తాడిపత్రి అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శివాలయాలు ఆదివారం భక్తుల హరనామస్మరణతో పోటెత్తాయి. ఇందులో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు పంచామృ తాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మహామంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమా ర్చనలు, మంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే శ్రీసీతారామలక్ష్మణ ఆంజనే యస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందు స్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యే క పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయ ఇఒ రామాం జనే యులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్ర మోహ న్నాయుడు, కమిటీ సభ్యు లు చవ్వా రంగ నాథరెడ్డి, సిబ్బంది విజయ్ కుమార్, తది తరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచు కుని భారికేడ్లను ఏర్పాటు చేశారు. అలాగే ఎండవేడిమి నుండి ఉపశమనం కలిగేందుకు చలుపందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేక ంగా ముస్తాబు చేశారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల్లో భాగంగా శ్రీబుగ్గరామలిం గేశ్వర స్వామి ఉదయం నందివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 10.30 గంటలకు ఆకాశదీపోత్స వాన్ని నిర్వహించారు. రాత్రి శివపార్వ తులను అధికార నందివాహనంపై పట్టణ పురవీధుల్లో గ్రామోత్స వాన్ని మేళతాళాలు, బాణసంచా నడుమ వైభవంగా నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో శ్రీబుగ్గరా మలిం గేశ్వరస్వామికి 21 రకముల ద్రవ్యములతో పంచామృతాభిషేకం నిర్వహించారు. తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేసిన గాజుల దుకాణాలు, చిరుతిండ్ల దుకాణాలు భక్తులతో సందడిగా మారాయి. హాజరైన భక్తులకు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. మహాశివరాత్రి, తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సిఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏడు పడగల నాగేంద్ర శివలింగానికి పంచామృతాభిషేకం

## - ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

లేపాక్షి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా లేపాక్షి శ్రీవీరభద్ర ఆలయంలో ఏడు పడగల నాగేంద్రుడు శివలింగానికి ఆదివారం పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందం ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేకాలకు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగలింగానికి అభిషేకా ర్చనలు జరిగాయి. ఆ సమయంలో సాధారణ భక్తుల మధ్యన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కూర్చొని అభిషేకార్చన తిలకించారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా శివలింగానికి పంచామృతా భిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎస్ఐ నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


అభిషేకం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్


కలెక్టర్‌ను అతిథి మర్యాదలతో సత్కరిస్తున్న ఆలయ చైర్మన్ కరణం రామానందన్

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## - కష్టపడే వారికే కమిటీల్లో ప్రాధాన్యత కల్పిద్దాం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నగరంలోని 16వ డివిజన్ పరిధిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో సంస్థాగతంగా ఏర్పాటుపై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. పార్టీలో కష్టపడే వారికే కమిటీలలో ప్రాధా న్యత కల్పించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక హామీలను గుప్పించి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్-6 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. అన్ని వర్గాల పట్ల కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోందని, ప్రజా వ్యతిరేకత రానున్న ఎన్నికల్లో వైసిపికి బలంగా మారుతుందన్నారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా పని చేసి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. స్థానిక డివిజన్ నేత ముఖేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ వసీం, వైసిపి సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, పరిశీలకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, కోఆప్షన్ మెంబర్ మార్త, వైసిపి నాయకులు ఖాజా, ముక్తియార్, రఫి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

# ఇది రాష్ట్రాన్ని, ఆర్థిక పరిస్థితిని మరింత అప్పుల ఊబిలోకితోసే బడ్జెట్..!

## - రూ.3.32 లక్షల కోట్ల కేటాయింపుల బడ్జెట్‌చూసి ఆర్థికవేత్తలు ఆశ్చర్యపోతున్నారు - బడ్జెట్‌లో ద్రవ్యలోటు, రెవెన్యూలోటును కలిపి చూస్తే ప్రమాదకరమని స్పష్టమౌతోంది - తాజాగా మరో రూ.లక్ష కోట్లు అప్పులు చేయబోతున్నారని బడ్జెట్ ప్రసంగం చెబుతోంది - జగన్ ప్రభుత్వం రూ.2.75 లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేరింది - హార్టికల్చర్ రైతులను ఆదుకోకుండా హబ్ పేరుతో మధ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. - విలేఖరులతో వైఎస్సార్‌సీపీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజం

ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

2026-27 రాష్ట్ర వార్షిక బడ్జెట్ రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలోకి తోసే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అప్పుల కుప్పగా దిగజార్చేటువంటి బడ్జెట్ అని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి వాపోయారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎంత అరకొరగా సాగుతున్నాయో బడ్జెట్ పరిస్థితి కూడా అలాగే ఉందని ఎద్దేవా చేశారు. 3.32 లక్షల కోట్ల రూపాయలు కేటాయింపుల అంచనాలతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసి ఆర్థికవేత్తలు ఆశ్చర్యపోతున్నారని బడ్జెట్‌లో ద్రవ్యలోటు, ఆర్థికలోటు కలిపి చూస్తే చాలా ప్రమాదకరమైన బడ్జెట్ అని స్పష్టమౌతోందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత గాని, ఉమ్మడి రాష్ట్రంలోగాని ఇంత భారీగా ద్రవ్యలోటు ఎప్పుడు చూపలేదన్నారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు కొత్తగా అప్పులు చేయబోతున్నారని బడ్జెట్ ప్రసంగం బట్టి అర్థమైతోందన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం 3.12 లక్షల కోట్లు అప్పులు చేసిందని బయటి నుంచి అప్పులు కూడా ఇతోధికంగా ఏదో ఒకలాగ చేస్తోందన్నారు. 3.31 లక్షల కోట్ల రూపాయలకు కేటాయింపులు చేసిన ప్రభుత్వం ఆ డబ్బులు ఎక్కడ నుంచి తెస్తుందో చెప్పలేదన్నారు. కొత్తగా పన్నులు వేయబోతున్నారా, ఇతర ఏ రూపాల్లో అమలు చేయ బోతున్నారో దేనిపై ఎంత పన్నులు వేస్తున్నారో చెప్పని మోసపూరిత బడ్జెట్‌గా వర్ణించారు. రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలు సూపర్ సిక్స్ హామీలు మర్చిపోయేలా చేయబోతున్నారని స్పష్టమౌతోందన్నారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, రైతులకు నిధుల కేటాయింపులు ఎక్కడని వై.విశ్వే శ్వరరెడ్డి ప్రశ్నించారు. హార్టికల్చర్ హబ్ అంటూ రకం కాల మాటలు చెబుతున్న ప్రభుత్వం గత ఏడాది నష్టపోయిన మామిడి, అరటి, బత్తాయి తదితర పం టల రైతులకు ఏవిధంగా ఆదుకుందో చెప్పాలన్నారు. బడ్జెట్‌లో విద్య, వైద్యం, గ్రామీ ణాభి వృద్ధికి కేటాయింపులు తగ్గాయని విద్యార్థులకు 8వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎప్పుడి స్తారో చెప్పలేదని, నిరుద్యోగ భృతి ఊసే లేదని మండిపడ్డారు. విధ్వంసం అంటూ జగన్ మీదపడి ఏడు స్తున్నా రు తప్ప తామేమి చేస్తారో చెప్పడం లేదన్నారు. జగన్ హయాంలో ప్రజలు ఆనందంగా ఉన్నారని వివిధ సంక్షేమ పథకాల ద్వారా 2.75 లక్షల కోట్ల రూపాయలు ప్రజలకు నేరుగా అందాయని దీంతో వారి జీవన ప్రమాణాలు, కొనగోలు శక్తి పెరిగిందన్నారు. ధరల స్థిరీకరణ నిధికి కేటాయించిన 500 కోట్లతో రైతులకు ఏవిధంగా న్యాయం చేస్తారో చెప్పాలని వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఆయన వెంట పార్టీ అధికార ప్రతినిధి సి.పి.వీరన్న ఉన్నారు.


మాట్లాడుతున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలంటూ శివునికి మంత్రి ప్రత్యేక పూజలు

## - రథోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని శివానగర్ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన రథోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం రథానికి అర్చన చేసి, స్వయంగా రథంలాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి, భక్తి గీతాలు, హరహర మహాదేవ శబ్దాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని రథోత్సవాన్ని వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభా కాంక్షలు తెలియజేశారు. పరమ శివుడి కృపతో ప్రతి కుటుంబం ఆయు రారోగ్యాలతో, ఐశ్వర్యసం పదలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు. రథోత్సవంలో మంత్రి తోపాటు కూటమి నాయకులు హరీష్ బాబు, పరిశే సుధాకర్, పామి శెట్టి శివశంకర్, పల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్, ధనుంజయ నాయుడు, హేమరాజు, ఆది నారాయణ, జింక చంద్రశేఖర్, ఓబులేసు, జింకా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు


రథాన్ని లాగుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# ఆధ్యాత్మిక సేవతోపాటు అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేద్దాం

ముదిగుబ్బ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.

ఆధ్యాత్మిక సేవతోపాటుఅభివృద్ధిలక్ష్యంగా వేగంగా అడుగులు వేద్దామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు మండల పరిధిలోని సంకేపల్లివద్దవెలసిన వీరనారాయణ స్వామి ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. 54 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. భక్తుల సౌకర్యాలే లక్ష్యమని మహాశివరాత్రి పర్వదినాన్ని దృష్టిలోఉంచుకొనిఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యాలే తమ ప్రధాన లక్ష్యమని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ పురోగతికి కూడా దోహదం చేయాలని సంకల్పించామని స్పష్టం చేశారు. ఆలయానికి చేరుకునే మార్గంలో భక్తులు ఎదుర్కొంటున్నఇబ్బందులను పరిష్కరించేందుకు 54 లక్షల వ్యయంతోసిసిరోడ్లనిర్మాణాన్నిపూర్తిచేశామన్నారు.అదనంగా ఇక్కడ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూ 14 లక్షలతో ఆధునిక సదుపాయాలతో టాయిలెట్లు నిర్మాణాన్ని కూడాచేపట్టిప్రజలకుఅందుబాటులోకితీసుకువచ్చా మన్నారు ఈ పనుల ను మంత్రి స్వయంగా ప్రారంభించారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం. 2024 ఎన్నికల ప్రచార సమయంలో గ్రామ ప్రజలకు భక్తులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఆలయ పరిసర ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేకచర్యలు తీసుకున్నామని మంత్రి పేర్కొ న్నారు ఇచ్చిన మాట నిలబెట్టు కోవడంలో ఆయన చూపు తున్న నిబద్ధత ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావానికి నిదర్శనం అని స్థానికులుకొనియాడారు. ప్రాంతీయ అభివృ ద్ధికి ఆలయాల అభివృద్ధి కేవలం ఆధ్యాత్మికపరమైనదేకాకుండా పర్యాటక అవకాశాలను పెంచి ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి దోహం చేస్తున్నామని మంత్రి వివరించారు భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్. బిజెపి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమేష్ బాబు బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి. ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి సత్య కుమార్

# వక్ఫ్ బోర్డు ల్యాండ్ పుల్లింగ్ చేసే అవసరమే లేదు.. ల్యాండ్ విల్లింగ్‌తోనే ఇస్తాం

## - విధివిధానాలు రూపొందించండి - ప్రభుత్వ నిర్ణయాలకు పూర్తి సహాయ సహకాలు అందిస్తాం - రాష్ట్ర ముతవ లీల సంఘం అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ

అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలో ఆదివారం రాష్ట్ర ముతవల్లిల సంఘం జనరల్ బాడీ సమావేశము కె.యం షకీల్ షఫీ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా అనేకమంది హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ స్థలాలను ప్రభుత్వము లాండ్ పుల్లింగ్ ద్వారా స్వాధీన పరుచుకుంటుందని తద్వారా ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా చేస్తున్నారని, ల్యాండ్ పుల్లింగ్‌కి ల్యాండ్ గ్రాబింగ్‌కి అర్థం కూడా తెలియని విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ల్యాండ్ పుల్లింగ్ ద్వారా ముస్లిం సోదరులకు ప్రజలకు ఏ రకమైన లబ్ధి చేకూరుస్తుందో దానికి సంబంధించిన రూల్స్ విధివిధానాలు తయారు చేసి ల్యాండ్ పుల్లింగ్ కంటే ముందే ప్రజలకు ముతవల్లిలకు తెలియచేసిన అవసరం ఎంతైనా ఉందని దీనివల్ల ప్రభుత్వ ఉద్దేశము మైనారిటీలకు ఏ రకంగా అభివృద్ధి చెందాలి అనే భావన కూడా తప్పకుండా అమలు పరచడానికి వీలవుతుందని తెలియజేశారు. ప్రతిపక్షాలు చేసే నిరసనలు మాని ఏమి చేస్తే ఆ స్థలాలలో అభివృద్ధి చేసి తద్వారా ఆదాయ వనరులు పెంచుకునేలా ప్రణాళిక రూపొందించే దిశగా సలహాలు ఇవ్వాలని తెలియజేశారు. ఉదాహరణకు అనంతపురంలో పదివేల ఎకరాలు ఉండగా దాదాపు 330 ముతవల్లిలు ఉన్నారని దాదాపు 7 ఎకరాలు అన్యాక్రాంతమై ల్యాండ్ గ్రాబర్ల చేతిలో లిటిగేషన్లలో కోర్టు వ్యవహారాలలో సతమతమత అవుతున్నా యని తెలియజేశారు. ల్యాండ్ పుల్లింగ్ చేసే ప్రభుత్వ ఆలోచనకు తమ వంతు సూచనలు ఇచ్చి ప్రభుత్వానికి ల్యాండ్ విల్లింగ్‌తోనే స్థలాలు ఇస్తా మని ముతువల్లిల సంఘం సర్వసభ్య సమావేశం తెలియజేసింది. ల్యాండ్ పుల్లింగ్ చేసేముందు ఒక ప్రణాళికను రూపొందించి ఆ ప్రణాళికను ప్రజలకు ఆ యొక్క ఇన్స్టిట్యూషన్కు విధి విధానాలు తెలియజేయాలని ఒక కమిటీని వేసి వారు చేసే సూచనలు పరిగణలో తీసుకొని ల్యాండ్ పుల్లింగ్ చేస్తే బాగుం టుందని తెలిపారు. అనేక అపోహలకు దారి తీయకుండా ప్రతి పక్షాల ఆందోళనలకు పట్టు దొరకకుండా ఉంటుందని తెలియజేశారు. నెల్లూరులో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ చేపడు తున్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా సంస్థల గురించి కూడా జనరల్ బాడీ సమావేశము ఎంతో ప్రశంసించింది. గుంటూరు అంజుమన్ విషయ ములో కొద్దిగా తొందరపాటుతో ముందు కెళ్ళినట్లు భావిస్తున్నామని ముతవల్లిసం ఘంతో జిల్లా అధికారులు సమావేశమై తద్వారా అంజుమన్ భూము లలో అభివృద్ధి ప్రణాళిక, ముస్లిం సామాజియా వర్గానికి, అంజుమన్‌కు ఏ రకంగా లాభము చేకూరుస్తుందో ప్రకటించిన తర్వాత పనులు చేపట్టాలని తెలియ జేశారు. భవిష్యత్తులో ల్యాండ్ పుల్లింగ్ విధానాన్ని అమలుపరచకుండా మా విల్లింగ్ తోనే వక్ఫ్ స్థలాలు ఇస్తామని తెలిపారు. ప్రభుత్వము ల్యాండ్ పుల్లింగ్‌గాని ల్యాండ్ అక్విజేషన్‌గాని చేయాలన్నప్పుడు వక్ఫ్ చట్టం ప్రకారం సెక్షన్ 51 తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ సమావే శానికి వందలాది మంది ముతవల్లీలు, రాష్ట్ర ముతవల్లీల సంఘం ప్రధాన కార్య దర్శి ఉబేదుల్లా హుసేని, పెనుగొండ దర్గా సజ్జాదేనషిన్ తాజ్ బాబా, జమ్మలమడుగు సజ్జా దేనషిన్ తాహెర్ పీర్, కడప హర్షద్ సాహెబ్, గుత్తి అన్వర్ పాషా, రాయదుర్గం ఉరవకొండ కదిరి హిందూపూర్ పెనుగొండ రాప్తాడు కర్నూలు గుంటూరు విజయవాడ నుంచి అనేకమంది ముతవల్లీలు హాజరయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేఎం షకీల్ షఫీ


సమావేశంలో మాట్లాడుతున్న కేఎం షకీల్ షఫీ

# కాటి కోటేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్

## ఇరువర్గాలతో చర్చించి సమస్యకు పరిష్కారం, "ఆలయ వివాదానికి ముగింపు పూజారికి మళ్లీ విధులు అన్నదాన కార్యక్రమానికి మంత్రి లక్ష రూపాయల విరాళం

తాడిమర్రి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని చిల్లవారిపల్లి గ్రామ సమీపంలో వెలసినకాటి కోటేశ్వర క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగు తున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం మంత్రి కాటి కోటేశ్వర క్షేత్రంలో మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు మంత్రికి ఘన స్వాగతం పలికి ఆలయ సంప్రదా యాల ప్రకారం సన్మా నించారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించిన పూజారి వ్యవహారంపై గతంలో ఏర్పడిన వివాదాన్ని మంత్రి సమగ్రంగా పరిశీలించారు. గత ప్రభుత్వ కాలంలో ఆలయ పూజారిగా విధులు నిర్వహిస్తున్న బాల శివను తొలగించి పలు ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని మంత్రి తెలుసుకున్నారు.

సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి, ఇరువర్గాలతో చర్చలు జరిపి వివాదాన్ని సర్దుబాటు చేశారు. పండు గను ప్రశాం తంగా నిర్వహిం చేలా చర్యలు తీసుకుని, తొలగించబడిన పూజారికి మళ్లీ యథావిధిగా విధులు నిర్వర్తించేలా ఉత్తర్వులు అందజేశారు. అలాగే ఆలయంలో కొనసాగు తున్న నిత్యాన్నదాన కార్యక్రమాన్ని మంత్రి స్వయంగా పరిశీలించి, భక్తులకు అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమం మరింత విస్తరించేందుకు లక్ష రూపాయల విరాళాన్ని నిర్వాహకులకు అం దజేశారు. తదనంతరం దేవాదాయ శాఖ అధికారులు మంత్రిని ఘనంగా సన్మానించారు. అనంతరం తాడిమర్రి మండల కేంద్రానికి చేరుకుని పురాతన కోనేరు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ భక్తులకు మహాశివరాత్రి పర్వదినాన్ని శాంతి, సౌహార్ద వాతావరణంలో జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ, పరస్పర గౌరవంతో పండుగలు నిర్వహి ంచడం సమా జానికి మేలని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా మంత్రి జోక్య ంతో ఆలయ వివాదం పరిష్కారమై, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతా వరణంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి,టిడిపి, జనసేన, నాయకులు పాల్గొన్నారు.


మంత్రి సత్య కుమార్ యాదవ్ ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


కాటి కోటేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

# అర్డిటిపై కనికరించని కమలనాథులు

( మొదటి పేజీ తరువాయి ) ఆర్డిటిని ఎఫ్‌సిఆర్ఏ సమస్య నుంచి బయట పడేయాలని విన్నవించుకున్నారు. ఢిల్లీలో టిడిపి ఎంపిలు శ్రీకృష్ణదేవరాయలు, సతీష్ తదితరులు పలు సార్లు హోంశాఖ ఉన్నతాధికారులను కలిసి పరిస్థితిని వివరిస్తూ వచ్చారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తదితర ముఖ్యుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని టిడిపి ముఖ్యులు అదిగో ఇదిగో అని చెబుతున్నారే కానీ ఆచరణలో ముందుకు పోవడం లేదు. ఎఫ్‌సిఆర్ఏకు సంబంధించి పాత లైసెన్స్‌ను రెన్యూవల్ చేయడానికి వీలు కాదు, కొత్తగా దరఖాస్తు చేసుకోండని హోం శాఖ ఉన్నతాధికారులు చెబితే ఆ మేరకు గత ఏడాది మేలో మళ్లీ ఆర్డిటి దరఖాస్తు చేసుకుంది. ఆ తర్వాత కేంద్ర హోం శాఖ అడిగిన మేరకు నివేదికలు సైతం పంపారు. కేంద్ర హోం శాఖ పరిశీలనలో ఉంది త్వరలో లైసెన్స్ మంజూరు అవుతుందని ఆర్డిటికి చెబుతుండటంతో అనంతపురం జిల్లాలోని బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కణేకల్లు ఆసుపత్రులను అతి కష్టం మీద నడిపేందుకు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు యత్నిస్తూ వచ్చారు. చివరకు కొన్ని ఆర్డిటి స్థలాలను కూడా అమ్మి సేవా కార్యక్రమాలను కొనసాగించారు. ఈ సమస్య ఎప్పటికి పరిష్కారం అవుతుందోనని ఆర్డిటి సంస్థ ముఖ్యులు ఆందోళనకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపి ముఖ్య నేతలందరూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన కేంద్రంలో అధికారంలో ఉన్న కమలనాథులు ఎందుకు కినుక వ్యవహరిస్తున్నారన్నది అంతుపట్టడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గత ఎన్నికల్లో వైసిపి తరుపున 4 ఎంపిలు గెలిస్తే బిజెపి తరుపున 3, జనసేన తరుపున 2, తెలుగుదేశంపార్టీ తరపున 16 మంది ఎంపిపలు ఉన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలకంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎందుకు ప్రయత్నించ లేదు..? ఢిల్లీలో ఎందుకు చక్రం తిప్పలేదు..? ఆర్డిటి గురించి పూర్తిగా తెలిసిన సీనియర్ నేత చంద్రబాబు ఎందుకు గట్టిగా మాట్లాడటం లేదు అన్నది ప్రజల్లో ప్రశ్నార్థకంగా ఉంది. మంత్రులు నారాలోకేష్ ఇతర టీడీపీ ముఖ్యులు గట్టిగా అడిగినప్పటికీ కమలనాథులు స్పందించడం లేదా, స ్పందించినా కమలనాథులు పలకడం లేదా అన్నది ఉమ్మడి అనంతపురం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇన్నాళ్లూ రాష్ట్ర మంత్రులు, ఎంపిలు హామీలు ఇస్తూ పోవడం వల్ల ఆర్డిటి కోసం అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యమాన్ని ఆందోళన కారులు వాయిదాలు వేస్తూ నిలుపుదల చేస్తూ వచ్చారు. ఫిబ్రవరి తర్వాత ఆర్డిటి ఆసుపత్రులను మూసి వేయాలనే ఆలోచనతో ఆర్డిటి సంస్థ ఉండటంతో జిల్లా ప్రజల కోసం ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ ఇవ్వాలనే డిమాండ్‌తో మరో ఉద్యమం వచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్న ఆలోచనతో అఖిల పక్ష పార్టీలు, విద్యార్థి యువజన, ఎస్సీ, ఎస్టీ సంఘాలు సన్నద్ధం అవుతున్నాయి. ఇదే సమయంలో రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తదతర ముఖ్యులనున అఖిల పక్ష నాయకులు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇదే సమయంలో ఆర్డిటి సమస్యపై ప్రజల్లోకి వెళ్లి ఆర్డిటి కార్యక్రమాలపై ప్రజలను జాగృతం చేయాలని యోచిస్తున్నారు. ఆర్డిటి సంస్థ 1969లో ఏర్పడింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో 9 ఆర్డిటి రీజన్స్‌లో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 152 మండలాల్లో 3,906 గ్రామాల్లో తమ కార్యక్రమాలను కొనసాగించింది. ఇప్పటి వరకు 4.5 లక్షల కుటుంబాలకు 19.26 లక్షల మందికి ఆర్డిటి సంస్థ వివిధ రూపాల్లో సహాయం చేసింది. 2010లో ఎఫ్‌సిఆర్ఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. 2011లో ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ వచ్చింది. 2016, 2021లో మళ్లీ రెన్యూవల్ అయింది. 2025 ఏప్రిల్ నుంచి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ రెన్యూవల్ కాకపోవడం తో ఆర్డిటి సంస్థ సంక్షోభంలో కూరుకుపోతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని కమలనాథులపై ఒత్తిడి తెచ్చి సమస్యను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఇతర ముఖ్యులు స్పందిస్తారని ఆశిద్దాం.

# ప్రశాంతి నిలయంలో వైభవంగా శివరాత్రి పర్వదిన వేడుకలు

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం వేదమంత్ర పట్టణంతో ఈ వేడుకలను సాయి విద్యార్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి మహాసమాధిని ప్రత్యేకంగా అలంకరించి, కేరళ సాంప్రదాయ వాయిద్యాలతో శివ పంచాక్షరి గీతాలను ఆలపించారు. ఇందులో భాగంగా ప్రభువు ప్రాణనాదం విభం విశ్వనాథం అంటూ ఆలపించిన గీతాలతో ప్రశాంతి నిలయం మారుమ్రోగింది. తిరిగి సాయంత్రం సాయి స్వర లింగాన్ని యజుర్వేద మందిరం నుంచి ప్రత్యేక ఊరేగింపుగా సాయి కుల్వంత్ మందిరానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పంచా మృతములతో సాయిశ్వర లింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు అఖండమైన శివరాత్రి భజనలు నిర్వహించారు. ఈ భజన కార్యక్రమంలో ముద్దనహళ్లి ,ప్రశాంతి నిలయం, అనంతపురం, క్యాంపస్లకు చెందిన సత్యసాయి విద్యార్థులతో పాటు వేలాది మంది దేశ విదేశీ భక్తులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో సాయి స్వర లింగం



వాయిద్యాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు.







అనంతపురం నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శివరాత్రి పండగ పురస్కరించుకొని ఆదివారం రాత్రి తెల్లవారులు హిందూ ధర్మ ప్రచార మండలి కార్యనిర్వాకులు శ్రీపాద వేణు ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగిన శివ పూజ మహోత్సవం కార్యక్రమాల దృశ్యాలు